**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.11-01-2021న సోమవారం ఉదయం గం.11-30 లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/101- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 23వ డివిజన్ నందు మునిసిపల్ కమీషనరు గారు రాజగోపాలాచారి వీధి పర్యటన సందర్భంగా ఈ మధ్య కురిసిన భారీ వర్షముల వలన రాజగోపాలాచారి వీధి పూర్తిగా పాడైపోయి గోతులు పడి పాదచారులు, వాహనదారులు మరియు ట్రాఫిక్ కు అంతరాయము కలిగి తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నందున ఈ రోడ్డును పరిశీలించి సత్వరమే తారు రోడ్డును పునర్నిర్మించి అభివృద్ధి చేయవలసినదిగా ఆదేశించి యున్నారు. ఈ రోడ్డు ఏలూరు రోడ్డు మరియు మహాత్మా గాంధీ రోడ్డు ను కలుపు మేజర్ రోడ్డు అయినందున, ఈ విషయముపై కమీషనరు గారి అనుమతితో ఈ రోడ్డును పునర్నిర్మించి అభివృద్ధి చేయుటకు అంచనాలు తయారు చేయడమైనది. ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

కావున సదరు తెలిపిన పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధులు నుండి చేపట్టుటకు ప్రతి పాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Providing BT Hot mix Process with side drains to Rajagopalachari street from MG road to Eluru road in Governorpet in 23rd Division. | 90.61 |

పైన తెలిపిన పనికి అంచనాను ఆమోదము కోరుచూ ఈ ప్రోక్యుర్మెంట్ పద్ధతిన పై పనులను టెండర్లు పిలుచుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది. (Rc.No.E11-100580/2021)

2/102- విజయవాడ సెంట్రల్ నియోజక వర్గం 61వ డివిజన్ పాయకాపురం నందు గల చెరువును అభివృద్ధి పరచుటకు 14th ఫైనాన్సు గ్రాంట్ నుండి 237.00 లక్షలు మంజూరు అయి టెండర్ కూడా పూర్తి అయినది. సదరు చెరువు చుట్టూ వున్న ఆక్రమణలు తొలగించుట జరిగినది. సదరు చెరువు చుట్టూ మరల ఆక్రమణలు జరగకుండా చెరువు రక్షణ నిమిత్తము కాంపౌండ్ వాల్ నిర్మించవలసినదిగా అధికారులు ఆదేశించి ఉన్నందున కాంపౌండ్ వాల్ నిర్మించుటకు రూ.82.88 లక్షలతో అంచనాలు తయారు చేయుట జరిగినది. ఈ క్రింది తెలిపిన పనిని చేపట్టుటకు ప్రతిపాదనలు కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది. మరియు పనికి అగు వ్యయమును వి.యం.సి. సాధారణ నిధులు నుండి చేపట్టుటకు ప్రతి పాదనను ఆమోదము కొరకు ఉంచడమైనది.

| S. No. | Name of Work | Estimate Amount (Rs. in Lakhs) |
|---|---|---|
| 1. | Construction of Compound wall around Payakapuram pond site in 61st Division. | 82.88 |

పైన తెలిపిన పనికి అంచనాను ఆమోదము కోరుచూ ఈ ప్రోక్యూర్మెంట్ పద్ధతిన పై పనులను టెండర్లు పిలుచుటకు వ్రాసిన ప్రియాంబులను కౌన్సిల్ వారి ముందు ఉంచటమైనది.

(Rc.E11-122285/20)

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు
జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

**పుర పరిపాలనా శాఖ**

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

**టు:**
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.11-01-2021

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.11-01-2021 సోమవారం ఉదయం గం.11-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

**ది.11-01-2021 సోమవారం జరిగిన కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు**

| | |
|---|---|
| 1/101 | ఆమోదించడమైనది. |
| 2/102 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.